క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం



పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది

నర్సాపూర్ రూరల్: మండలంలోని అవంచలో జాతీయ ఫార్మా వారోత్సవాల్లో భాగంగా బుధవారం విష్ణు ఫార్మా కళాశాల, బీవీఆర్ఐటీ కళాశాలలోని సెంటినియల్ హెల్త్ కేర్, నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ మీర్జా, ఫార్మా కళాశాల విద్యార్థులు గ్రామస్తులకు ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేసి, కావాల్సిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కళాశాల సర్పంచ్ కరుణాకర్, విష్ణు ఫార్మా కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజశేఖర్, ఫిహొద్దీన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గాయత్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి



శివ్వంపేట(నర్సాపూర్): తండాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రవినాయక్ ఆధ్వర్యంలో తాళ్లపల్లి, శంకర్, సిత్యా, నాను, బిక్యా, గేమ్‌సింగ్, తుక్యా తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి సునీతారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, విరేశ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, నరేష్, రాంచెందర్, కిషన్, బుచ్చనాయక్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కొల్చారం(నర్సాపూర్): ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చెందిన సంఘటన మండల పరిధిలోకి యనగండ్ల గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కోల యాదయ్య(42) దివ్యాంగుడు కావడంతో వ్యవసాయ కూలీ పని చేస్తూ భార్య పిల్లలను పోషిస్తుంది. కొంతకాలంగా అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న యాదయ్య చికిత్స కోసం పలుచోట్ల అప్పులు చేశారు. అయినా ఆరోగ్యం మరింత క్షీణించింది. దీంతో ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురైన యాదయ్య ఆదివారం ఇంట్లో పురుగుల మందు తాగి మృతి చెందాడని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం వల్లూరు గ్రామ శివారులో జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చేగుంటకు చెందిన దంపతులు బరేలి రాజు, సుశీల తీవ్రంగా గాయపడ్డారు. రాజు తన భార్యతో కలిసి వల్లూరు వెళ్తుండగా, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన బైక్ ఢీకొంది. బైక్ నడుపుతున్న గౌరి చిన్నరాజు అతివేగంగా వచ్చి వెనకనుంచి బైక్‌ను ఢీకొన్నడని నార్సింగి పోలీసులు తెలిపారు. ఈమేరకు ఎస్ఐ అహ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



పిట్ల శ్రీనివాస్

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్ఐ రవి కాంత్‌రావు తెలిపారు. గ్రామానికి చెందిన పిట్ల శ్రీనివాస్ కొంత కాలంగా తాగుడికి బానిసై ఏ పని చేయకుండా ఉంటున్నాడు. దీంతో అతని తండ్రి ఈ నెల 19న మందలించాడు. 20న ఉదయం ఇంట్లో నుంచి చెప్పకుండా వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పలు చోట్లలో వెతికినా ఆచూకి లభించకపోవడంతో బుధవారం శ్రీనివాస్ భార్య శ్రీదేవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

భగీరథ పైప్‌లైన్ పక్కనే డ్రైనేజీ

- 10 గ్రామాల తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం
- గ్రామ పంచాయతీ నోటీసు బేఖాతర్
- యథేచ్ఛగా నిర్మాణం పూర్తి

నర్సాపూర్ రూరల్: మండలంలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి 10 గ్రామాలకు తాగునీరు సరఫరా అయ్యే భగీరథ పైప్ లైన్ పక్కనే డ్రైనేజీ నిర్మించాడు. గ్రామస్తులు డ్రైనేజీ నిర్మించొద్దని విన్నవించినా వ్యాపారి పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైనేజ్ కోసం గుంత తీసినప్పుడు పైప్‌లైన్ తేలడంతో అదే రోజు వ్యతిరేకించినా.. పట్టించుకోకుండా అక్కడే డ్రైనేజీ నిర్మించాడని తెలిపారు. ఈ విషయమై గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లగా.. పంచాయతీ వారికి నోటీసులు జారీ చేసినా బేఖాతర్ చేసి నిర్మాణం పూర్తి చేశారని వాపోయారు. ఈ విషయమై.. గ్రామ సర్పంచ్ శివకుమార్‌ను వివరణ కోరగా.. పూర్తిగా పైప్‌లైన్‌ను ఆనుకొని డ్రైనేజీ నిర్మించారని తెలిపారు. వెంటనే నిర్మాణం నిలిపి వేయాలని సూచిస్తూ నోటీసు అందజేసినా పట్టించుకోకుండా నిర్మాణం పూర్తి చేశారని చెప్పారు.



మిషన్ భగీరథ పైప్‌లైన్ పక్కనే నిర్మించిన డ్రైనేజీ

పది గ్రామాల్లో తాగునీరు కలుషితం



డ్రైనేజీ నిర్మాణం కారణంగా కాగజ్ మద్దూర్, నత్నయ్యపల్లి, నియమతల్లి గూడ, గూడెం గడ్డ, కొడిపాక, మరో ఐదు గ్రామాలకు సరఫరా అయ్యే తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. డ్రైనేజీ గుంతను పైప్‌లైన్ ఆనుకొని తీయడంతో పైప్‌లైన్ తేలిందన్నారు. అదే రోజు అడ్డుకున్న పట్టించుకోలేదు.

– శంకరయ్య, గ్రామస్తుడు

బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



ఎన్నికల ప్రచారంలో ఆవుల రాజిరెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): సోయిలేని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముత్రాజ్‌పల్లి, రాజిపేట, వెంకటాపూర్(ఆర్), జాజితండా, కుషన్‌గడ్డతండా, రాయిలాపూర్, వెంకట్రావ్‌పేట, తునికి, హరిచంద్ తండా, సలాబత్‌పూర్, మర్రిచెట్టుతండా, పీర్లతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి దోచుకోవడం, దాచుకోవడం అలవాటు అయిందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. టీపీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ.. భూకబ్జాలు, ఇసుక, మట్టి మాఫియాకు బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డాగా మరిందన్నారు. చేయిగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సుహాసినిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాజిపేట, వెంకటాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు యాదాగౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు ధన్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాషా, ఉపాధ్యక్షుడు రఘు, మాజీ ఎంపీపీ యాదాగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కృష్ణాగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, ఎల్లాగౌడ్, సత్యనారాయణ, శ్రీకాంత్, అరవింద్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

రాజిరెడ్డికి ఓటు వేయండి

హత్నూర(సంగారెడ్డి): కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆవుల రాజిరెడ్డికి ఓటు వేయాలని ఆవుల శైలజా బుధవారం హత్నూర మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని కొత్తగూడెం, చింతల్ చెరువు, రెడ్డిపాలెం, గుండ్లమాచినూర్, పల్పనూరు, బోరపట్ల, రెడ్డి ఖానాపూర్, కాసాల, దౌల్తాబాద్ హత్నూర, తదితర గ్రామాలలో కాంగ్రెస్కు ఓటు వేయాలని ఆవుల రాజిరెడ్డి సతీమణి భార్య శైలజా ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జయశ్రీ, కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హకీం, నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుజాత, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణ, సర్పంచ్ వెంకటేశం, నాయకులు భాస్కర్, మణిదీప్, ప్రసాద్, ఆంజనేయులుతో పాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు వేస్తున్న రాజిరెడ్డి

కాంగ్రెస్‌లో చేరికలు

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట మాజీ సర్పంచ్ అనితకృష్ణగౌడ్‌తో పాటు పలువురు రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకులు నవీన్‌గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, సత్తయ్య, రవిగౌడ్, పూల్‌సింగ్, తదితరులు ఉన్నారు.

జోరుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని అందుగులపల్లి, మహ్మద్‌నగర్‌తాండాలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై రూపొందించిన కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నాయకులు సుధాకర్‌గౌడ్, నరెందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశం, హన్మేష, శ్రీశైలం, యాదుల్ పాల్గొన్నారు.



రాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హత్నూర(సంగారెడ్డి): ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డి సతీమణి శైలజా

గెలిపించండి.. సేవ చేస్తా



కొల్చారం(నర్సాపూర్): ఎనగండ్ల ప్రచారంలో మాట్లాడుతున్న సునీతారెడ్డి



నర్సాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ సునీత

- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ అభ్యర్థిగా రంగంపేటను మండలంగా ఏర్పాటు చేయడంలో తమ పార్టీ కట్టుబడి ఉందని, తనను గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీత రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని దుంపలకుంట చౌరస్తా, ఎనగండ్ల, వై.మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్ రంగంపేట, సదాశివ నగరం, చిన్నఘనాపూర్ గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మంజుల, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పై గ్రామాల సర్పంచ్‌లు వీరారెడ్డి, రమేశ్, సంతోష, మాధవి, సుజాత, ఇందిరా ప్రియదర్శిని, కిష్టాపూర్ సర్పంచ్ గోదావరి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మంచి స్పందన

నర్సాపూర్: సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపిస్తాయని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌ను వీడిన ఇద్దరు సర్పంచ్‌లు తిరిగి తమ పార్టీలో చేరారన్నారు.

మున్సిపాలిటీలోని 9వ వార్డు కౌన్సిలర్ సునీత నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామంలో నర్సాపూర్ అభ్యర్థి సునీతారెడ్డి ప్రచారం చేశారు. ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మంజుల, పైతర సర్పంచ్ సంతోష, ఎంపీటీసీ ఎల్లయ్య, కిష్టాపూర్ సర్పంచ్ గోదావరి, శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు గౌరీ శంకర్‌గుప్తా, సింగాయిపల్లి గోపి తదితరులు ఉన్నారు.

హత్నూర(సంగారెడ్డి): బీఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి కోడళ్లు కృత్తికరెడ్డి, కీర్తి రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని మండల కేంద్రం హత్నూరలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరస్వామిగౌడ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలం సికింద్రాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు వీరేందర్, స్థానికులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): సునీతారెడ్డికి మద్దతుగా ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

‘ఖేడ్’ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



ఖేడ్ సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): నారాయణఖేడ్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభకు పేట మండలం నుంచి కార్యకర్తలు, నాయకులు పలు వాహనాల్లో తరలివెళ్లారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధు, సీనియర్ నాయకులు నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, సత్యనారాయణ, జనార్దన్, జైహింద్‌రెడ్డి, గంగారెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సభకు వెళ్లారు.

కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలోనే తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేశాడని, మెదక్ అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



నందగోకుల్‌లో ఇంటింట ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి.. కనెక్షన్ మరిచారు

శివ్వంపేట(నర్సాపూర్): విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన సిబ్బంది కనెక్షన్ ఇవ్వడం మరిచిపోయారు. దీంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ఎదుల్లాపూర్ పంచాయతీ పులుగం వాడకు చెందిన వ్యవసాయ బోరుబావులకు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉసిరికపల్లి రోడ్డుకు ఆనుకోని ప్రమాదకరంగా ఉండడంతో అక్కడి నుంచి మరో చోటికి 20 రోజుల క్రితం మార్చారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినప్పటికి సంబంధిత సిబ్బంది విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఈ 60 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో 10 మందికి చెందిన రైతుల వ్యవసాయ బోరుబావులు ఉన్నాయి. 20 రోజుల నుంచి మోటార్లు నడవకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, సంబంధిత విద్యుత్ సిబ్బందికి చెప్పినా.. పట్టించుకోవడం లేదని రైతులు పులుగం సంజీవరెడ్డి, నాగిరెడ్డి, నర్సింలు, మధు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయం ఏఈ దుర్గప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా.. ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వని విషయం నా దృష్టికి రాలేదన్నారు. వెంటనే కనెక్షన్ ఇస్తామని తెలిపారు.



విద్యుత్ కనెక్షన్ లేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రైతులు

సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్

కొల్చారం(నర్సాపూర్): కుటుంబ పాలనతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశం, పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు శేఖర్, జయరాం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సెల్ కార్యదర్శి మురళీధర్ పంతులు, నాయకులు గోవర్ధన్, సయ్యద్ అక్రం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

భూపాల్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించండి

పెద్దశంకరంపేట(మెదక్): పేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బుధవారం ఆయా గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, ఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డిలను భారీ మెజార్టీతో కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. జూకల్‌లో సీనియర్ నాయకులు విగ్రాం వేణుగోపాల్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, ఎంపీటీసీ మానస ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

గ్రామాల్లో బీజేపీ ప్రచారం

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్, కాళ్లకల్, కోనాయపల్లి(పీటి), కోండాపూర్‌ల్లో బుధవారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు మల్లేశ్, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మరి నరేందర్‌చారి, నాయకులు చంద్రశేఖర్, ఎల్లేష్ యాదవ్, మల్లేశ్, బాలకృష్ణ, అజయ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రతిపక్షాల మాటల నమ్మొద్దని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అంతాయిగూడ, మందాపూర్, పలుగుగడ్డ, కొండాపూర్, దౌలాపూర్, గొల్లపల్లి, అలిరాజ్‌పేట, నిర్మల్‌నగర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషం గౌడ్, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నరేష్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే మొగ్గు చూపుతున్నారని, సీఎం సంక్షేమాలే భారీ మెజార్టీ సాధించేలా చేస్తుందని మండల నాయకుడు రవి అన్నారు. బుధవారం మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి కేసీఆర్‌కే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ముప్పిరెడ్డిపల్లి, దండుపల్లి, రంగాయపల్లి, మనోహరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు శ్రీశైలం, నాగారాజు, నాయకులు పాల్గొన్నారు.

శబరిమలకు ఆర్టీసీ బస్సులు

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ నుంచి శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులు నడిపించేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందని గజ్వేల్– ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సురేఖ పేర్కొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు



రెడ్డిపల్లిలో జేసీబీ, టిప్పర్ల ద్వారా మట్టి తరలిస్తూ..

- చోద్యం చూస్తున్న అధికారులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఇటుక బట్టీల వ్యాపారులు యథేచ్ఛగా అసైన్డ్ భూముల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని రోజులుగా ప్రభుత్వ, అసైన్డ్ భూముల నుంచి ఇటుక వ్యాపారులు జేసీబీలు, టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా.. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. అక్రమంగా మట్టి తరలించడంతో పాటు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయమై నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. తమ సిబ్బంది ఎన్నికల నిర్వహణలో బీజీగా ఉన్నందున అదే అదునుగా భావించి కొంతమంది అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.